నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
బుధవారం
03 సెప్టెంబర్ 2025

# ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత వైఎస్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 2:-** మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని వైయస్ఆర్ విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారన్నారు. ఆయన పరిపాలన ఎంతో మంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయమన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని ఆయన లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారన్నారు. ఆయన సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ పిసిసి కార్యదర్శి డి. స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజ్జరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎల్. రావినాయక్, వార్డు ఇంచార్జిలు జీ. జానకిరాంరెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య, బంటు లక్ష్మీనారాయణ, షేక్ అబ్దుల్లా, బూడిద సైదులు, నాయకులు అంజిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్

### వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 2:** భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు కోట రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్రెడ్డి చేసిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చుక్క రవి, దారెడ్డి ముత్యంరెడ్డి, షేక్ ఫజల్, కోట శ్రీకాంత్, ఒంటెద్దు భాను, చుక్క వసంత, ముదికొండ లక్ష్మయ్య, రాములు, సామల నవీన్ రెడ్డి, నర్సింహ, షేక్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నయ్య మృతి పార్టీకి తీరనిలోటు

### జన్నయ్య మృతి, బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు అని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 2:** పురపాలక కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు జన్నయ్య యాదవ్ 65 సోమవారం రాత్రి గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నయ్య పార్టీ కోసం చేసిన సేవలు మరువలేనివని ఆయన ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్రను జన్నయ్య పోషించారని ఆయన తెలిపారు. ఆయన హఠాత్ మరణం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. జన్నయ్య కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. వీటితోపాటు జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మండల, పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాటిసుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులం పోరం మండల అధ్యక్షుడు జింకల యాదగిరి, నాయకులు తంతరపల్లి వెంకటేష్ గౌడ్, బైరు రామాంజనేయులు గౌడ్, చింత కింది కిరణ్, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ప్రజల సమాచారంకై పంచాయతీల తుది ఓటర్ల జాబితా



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 2:-** గ్రామపంచాయతీ -2025 ఎన్నికలకు మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీల తుది జాబితాను ప్రజల కోసం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై పెట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎడిఎహెచ్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ మాట్లాడుతూ 46 పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితాను ఆయా పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహణ కొరకు గ్రామ పంచాయతీల వార్డు ఫోటో ఓటర్ల జాబితాలు పోలింగ్ స్టేషన్ల జాబితాను తుది ప్రచురణ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అభ్యంతరాలు స్వీలరించిన అనంతరం చేర్పులు మార్పుల జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆమోదం అనంతరం ప్రజల సమాచారం నిమిత్తం నోటీసు బోర్డులపై పెట్టామన్నారు. %శ్రీ% కార్యక్రమంలో ఎంపిఓ మాతంగి రమేష్, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, ఎస్ఎ పాషాపాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలలో జిబ్లాక్ పల్లి జెడ్పి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 2:** జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి లో మంగళవారం నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలలో పోచంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యం రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి , ఉపాధ్యాయులు కలిముద్దీన్, వెంకట్ రెడ్డి విజయలక్ష్మి, మేరీ, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి నరసింహ, %ూూ్రాజ% చైర్మన్ నరసమ్మ,, గ్రామస్థులు అభినందించారు.




### వినాయక నిమజ్జనానికి

# జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నది

- గణేష్ నిమజ్జనానికి 1500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు
- జిల్లా ఎస్పీ నరసింహా
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**సూర్యాపేట నవభూమి:** జిల్లాలో ఈనెల 5,6 తారీఖులలో జరిగే గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో గణేష్ నిమజ్జనం చేయు సద్దుల చెరువును పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పరిధిలో నిమజ్జనం సంబంధించి ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయించాలని. అలాగే మండల వ్యాప్తంగా, మున్సిపాలిటీ పరిధిలో గల కోదాడ, హుజూర్నగర్ తిరుమలగిరి లో ఎక్కువ విగ్రహాలు వస్తే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ , సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు రాకుండా గ్రహాలు ఒకదాని వెనుక ఒకటి వరుస క్రమంలో వచ్చి వచ్చి నిమజ్జనం చేయించాలని, ఫిషరీస్, ఫైర్, ఇరిగేషన్ శాఖలవారు గజ ఈతగాళ్లను ఏర్పాటుచేసి నిమజ్జనం జరిగే రెండు రోజులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని, డిఎం అండ్ హెచ్ ఓ , జి జి హెచ్ సూపర్డెంట్ వారి టీం తో టౌన్, మండలాలలో హెల్త్ క్యాంప్స్ మరియు అంబులెన్సు ఏర్పాటు చేయాలని. నిమజ్జనం చేయు ప్రదేశంలో క్రేన్స్ లొకేషన్, అప్లోడ్ పాయింట్, పూజా సామాగ్రి కలెక్షన్ పాయింట్ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలని, రూరల్ పరిధిలో, టౌన్ పరిధిలో నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పెద్ద విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని, వేరే చోట చేస్తే భద్రతపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని విగ్రహాలు సద్దుల చెరువు చేరుకోవడానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం చేశామని రూట్ మ్యాప్ ద్వారానే విగ్రహాల నిమజ్జనానికి రావాలని నిమజ్జనం తర్వాత ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మరల వేరే దారిలో వెళ్లాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3200 విగ్రహాలు ఉన్నాయని, వీటిని నిమజ్జనం చేయుటకు గాను 1500 మంది పోలీసులను బందోబస్తు కొరకు వినియోగిస్తున్నామని , ప్రజలకు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, విగ్రహాలను త్రాగునీటికి ఉపయోగించే పాలేరు రిజర్వాయర్లో, సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయరాదని, ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాటు చేసామో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని వేరే ప్రదేశంలో, మూసి రిజర్వాయర్ లో కూడా నిమజ్జనం చేయరాదని ఆలా చేస్తే భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, నిమజ్జనం జరిగే 5,6 తారీఖులలో ఉదయం తొందరగా విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొని వచ్చి సూర్యుడు అస్తమించే లోపు నిమజ్జనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, మత్స్య ఇరిగేషన్, ఫైర్ శాఖల అధికారులు, సూర్యాపేట ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

### కోదాడ - జడ్చర్ల రోడ్డు విస్తరణకు అడ్డుగా

# భవనాలు తొలగించి సహకరించాలి

- విస్తరణ పనులు వేగవంతం చేయా
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 2:-** జడ్చర్ల-కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి మంగళవారం రోడ్డు విస్తరణ కోసం తొలగించాల్సిన భవన నిర్మాణాలకు వేసిన గుర్తులను (మార్కింగ్ వేసిన) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను మార్కింగ్ మేరకు తొలహించుకోవాలని కోరారు. నష్టపరిహారం డబ్బులు అందాయా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నిర్మాణం కోల్పోతున్న నష్ట పరిహారం పొందిన ఇళ్ల, దుకాణాల యజమానులు తమ నిర్మాణాలు మార్కింగ్ మేర తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనం కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ పౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 36 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్, ఎస్ఎ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

- యూరియా కొరత నివారించాలి
- విష జ్వరాలను అరికట్టాలంటూ
- సిపిఎం ధర్నా, వినతి




**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 2:-** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో డీఏఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవాడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందాలకు ప్రజలు అనేక సమస్యలను దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేక ప్రజల అల్లాడిపోతున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అరులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, నాయకులు సత్యనారాయణరావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వరరావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ పాల్గొన్నారు.

### ఇంపాక్ట్ నుండి బెస్ట్

# ప్రాజెక్ట్ డైరెక్టర్ అవార్డు తీసుకున్న వీరవెల్లి శ్రీలత




**నేరేడుచర్ల సెప్టెంబర్ 02 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన క్లాసెస్ నిర్వహిస్తూ ఉంటుంది ఇంపాక్ట్ లో నా రిసెల్ అనేది ఒక విభాగం, మహిళలు శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆర్థిక తత్ సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తారు సమాజంలో ఒక గుర్తింపు రావాలి అన్న ఉద్దేశంతో నా రీసెల్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు, మహిళలు వంటింటికే పరిమితం కాదు ఇంట్లో ఉండి ఆర్థికంగా సంపాదించుకోవచ్చు వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే ధైర్యాన్ని ఇస్తుంది, నారీ సెల్లో 20 రీజియన్స్ నుంచి 20 మంది నారి సెల్ డైరెక్టర్లు ప్రతినెల అభ్యున్నతికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా రీజియన్ 2 నుంచి వీరవెల్లి శ్రీలత నారీసెల్ రీజనల్ డైరెక్టర్ గా, సీడ్ బాల్స్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటిఅంటే విత్తనవంతులు దీని ముఖ్య ఉద్దేశం ఎవరు వెళ్లలేని ప్రదేశాలకి సీడ్ బాల్ చేసి విసరడం వల్ల అక్కడ అవి మొలకెత్తి ఒక మహా వృక్షంలో అవుతుంది మన ముందు తరాల వారికి ఆస్తిపాస్తులు ఇవ్వటం ఎంత ముఖ్యమో మంచి ఆరోగ్యం ఆయుష్షుని ఇవ్వటం కూడా అంతే ముఖ్యం ఉంటూ మిషన్ వన్ లాక్ సీడ్ బాల్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా ఆగస్టు 31 నాటికి ఒక లక్ష సీడ్ బాల్స్ టార్గెట్ ని కంప్లీట్ చేసినందుకు కాను బెస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డును హైదరాబాదులో లకిడికపూల్ లో ఐసిఐ ఆఫీసు నందు మిషన్ 1 లాక్ సీడ్ బాల్స్ సాఫల్య సక్సెస్ మీట్ అన్న పేరుతో ఘనంగా సత్కరించి బెస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సక్సెస్ అంతా కూడా 20 రీజియన్ నారీ సెల్ డైరెక్టర్స్ అందరూ కూడా ఐకమత్యంగా పనిచేసే 111111 సీడ్ బాల్స్ ని కంప్లీట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి మేడం,నారీసెల్ అడ్వైజర్ నళిని టీచర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి వడ్లమాని గారు, యంగ్ అండ్ డైనమిక్ నారీసెల్ డైరెక్టర్ దేవరపల్లి తబిత, సంధ్యారాంకరణం, సునీత గారు, జగదీశ్వరి గారు, నవనీత,విజయలక్ష్మి, కీర్తి,శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రో కబడ్డీ టెక్నికల్ ఆఫీసియల్ (అంపైర్)గా కొంపెల్లి వీరస్వామి



**గరిడేపల్లి నవభూమి:** ఇంటర్నేషనల్ స్థాయి లో జరుగుతున్న ప్రో కబడ్డీ పోటీలకు (అంపైర్) గా ఎన్నికైన రంగాపురం గ్రామం, గరిడేపల్లి మండలం, సూర్యాపేట జిల్లా కి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎన్నికైనట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి నామా నరసింహ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలపడం జరిగింది ఈ ఎంపిక కు సహకరించినతెలంగాణా రాష్ట్ర అసోసియేషన్ పెద్దలు కాసాని వీరేష్ మహేందర్ రెడ్డి గారికి, రెఫరీస్ బోర్డు చైర్మన్ సత్యనారాయణ, కన్వీనర్ అనిల్ కుమార్, టెక్నికల్ కమిటీ చైర్మన్ శ్రావణ్,ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి,రెఫరీస్ బోర్డు కో కన్వినర్ ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ రెఫరీ %ఎ%.శ్రీనివాస్ గారికి అభినందనలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గౌరవ భారత ప్రధానమంత్రి చే ప్రారంభించబడిన ఏక్ పేడ్ మాకే నామ్ క్యాంపెయిన్-2 లో భాగంగా ఈరోజు జడ్.పి. హెచ్.ఎస్ గరిడేపల్లి లో ప్రధానోపాధ్యాయులు/ఎం. ఈ.ఓ పి .చత్రు నాయక్ గారు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితో సహా కలిసి 350 మొక్కలను వనమహోత్సవం లా నాటడం జరిగింది.. నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తతనిచ్చి వాటి సంరక్షణ బాధ్యతలు విద్యార్థులకు అప్పగించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చత్రు నాయక్ గారు సీనియర్ ఉపాధ్యాయులు సాయిలు , నాగరాజు,ఎకో క్లబ్ సభ్యులు శోభన, హుస్సేన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రసాద్ మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు

### మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం కొత్తగూడెం మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకంటి ప్రసాద్ అకాలమరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. కొత్తగూడెం గ్రామ అభివృద్ధి కి ప్రసాద్ నిరంతరం శ్రమించారు, ఒక మంచి మిత్రుడిని కోల్పోయిన బాధ ఉన్నది అన్నారు. వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు.

## నూతన ఎంపీ ఓ గా బి.రాజేశ్వర్ బాధ్యతలు



**పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నవభూమి):** పెన్ పహాడ్ మండల అభివృద్ధి కార్యాలయంలో నూతన ఎంపీవోగా మంగళవారం బి. రాజేశ్వర్ బాధ్యతలు చేపట్టారు ఈయన ఆత్మకూరు ఎస్ మండలం నుంచి బదిలీపై పెన్ పహాడ్ కు వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అందరికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీర్చుకుంటూ నా బాధ్యతలను నిర్వహిస్తానని ఆయన అన్నారు సంవత్సర కాలంగా మండల అభివృద్ధి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఎంపీఓ పోస్టు బి. రాజేశ్వర్ రాకతో భర్తీ అయ్యింది.

## వీధికుక్కల జనన నియంత్రణ, రాబిస్ వాక్సిన్ చెప్పడతాం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 2:-** వీధి కుక్కల కాటు బారిన పిల్లలు, పెద్దలు బారిన పడకుండా పశు జనన నియంత్రణ(అనిమల్ బర్త్ కంట్రోల్ ఎబిసి)కై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నల్లగొండ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జివి.రమేష్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీధికుక్కలను మునిసిపల్ ఆధ్వర్యంలో పట్టుకుని తీసుకో వస్తే కుటుంబ నియంత్రణ, రాబిస్ ఇంజక్షన్ లు ఇచ్చి అవి కరిచిన మనుషులకు ఏమి కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ శాఖ సంపూర్ణ సహకారమిస్తుందన్నారు. కుక్కలు కారవడానికి వచ్చినప్పుడు ముడుచుకుని కూర్చోవాలని ఆయన సలహా ఇచ్చారు. విద్యార్థులకు రాబిస్ వ్యాధి మీద అవగాహన, రాబిస్ వ్యాక్సినేషన్ మీద అవగాహన, కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శంకర్రావు, జూలకంటి వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్వేత, రవి పాల్గొన్నారు



# వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు



**సిరిసిల్ల సెప్టెంబర్ 2 నవభూమి బ్యూరో:** కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ 2004 సంవత్సరంలో అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత కరెంటు,దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఫీజు రియింబుర్స్మెంట్, జల యజ్ఞం పేరు తో అనేక ప్రాజెక్టులను రూపోందించి ప్రజల మనస్సులో చిరస్థాయిలో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో %ఖఎఒ% వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, %ఖఎఒ% డైరెక్టర్లు మాంధాల లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, వెంగల వెంకన్న,పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, వెంకటేశం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాకాల వినయ్, %అంబఱ% మండల అధ్యక్షులు వెంకటేష్ సీనియర్ నాయకులు షేక్ రషీద్, సదానందం, రాస రవి, శ్రీధర్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తి సైదులు ధర్మపత్ని రేణుక గణపతికి ప్రత్యేక పూజలు



**పెన్‌పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2(నవభూమి):** పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ ని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో మంగళవారం కత్తి సైదులు ధర్మపత్ని రేణుక ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆ వినాయకుని ఆశీర్వాదాలు కలిగి అష్టైశ్వర్యాలు ధన ధాన్యము కలిగి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వేద పండితులు ఇటువంటి చంద్రయ్య కత్తి ముత్తమ్మ కత్తి గురవయ్య సుజాత యూత్ కమిటీ సభ్యులు కత్తి మహేష్ కందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం ఉచిత అల్పాహార వితరణ

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 2:-** లయన్స్ క్లబ్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా సినీ హీరో, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫ్యాన్స్ దాతృత్వం వహించి సుమారు 200 వందల మందికి ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పవన్ ఫ్యాన్స్ సేవా కార్యక్రమం చేసేందుకు ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బియం నాయుడు, కార్యదర్శి కూట రాంబాబు, జెడ్సి యనగండ్ల లింగయ్య ,సింగు రాంబాబు తరుణ క్లబ్ అధ్యక్షులు క్యామా వెంకటేశం, వనిత డైమండ్ కార్యదర్శి నక్కమంగతాయి, ముత్యాల లక్ష్మీ నారాయణ, గని, విక్కి, వేణు, శివ, సందీప్, దుర్గ, అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ స్టేషన్ల జాబితా



**నేరేడుచర్ల సెప్టెంబర్ 02 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడు నందు మరియు అన్ని గ్రామ పంచాయతీల నందు వార్డ్ వారీ గా తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ స్టేషన్ల జాబితాని ప్రచురించడం జరిగింది. తుది ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో మొత్తం: 21468( పురుషులు: 10358, స్త్రీలు : 11110) ఓటర్లు , తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రకారం మండలంలోని 186 వార్డులకు గాను 186 పోలింగ్ స్టేషన్స్ ని గుర్తించడం జరిగినది.

## ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

**నేరేడుచర్ల సెప్టెంబర్ 02 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలి వద్ద హుజూర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు అధ్వర్యం లో పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు నిర్వహించడం జరిగింది, భారీ కేక్ కట్ చేసి , కేక్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయంతో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని తెలియ చేశారు రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారు అని తెలియ చేశారు..ఈ జన్మదిన కార్య క్రమంలో వాసు నాయడు,కొమ్మరాజు శ్రీను, నాగ చారి, సాయి చరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్,ప్రతాప్, వంశీ మరియు జనసైనుకులు తదీ తరులు పాల్గొన్నారు



# మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

- ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ
- కిచెన్ షెడ్ నిర్మించాలి:కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 నవభూమి:** ఎల్లారెడ్డిపేట విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్ లో 25 మంది విద్యార్థులు ఉండగా, మరో విద్యా వాలంటీర్ ను నియమిచాలని ఆదేశించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా గోంగూర పచ్చడి మాత్రమే పెట్టడం కలెక్టర్ గమనించారు.గ్రామంలో పలు కాలనీలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, చెత్తాచెదారం ఉండడాన్ని గమనించారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, పరిశుభ్రంగాస ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. స్కూల్ ఆవరణలో కిచెన్ షెడ్ ను నిర్మించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలు అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం తనిఖీ చేశారు.డిజిటల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య బెంచీల సంఖ్య తరగతి గదుల వివరాలు పలు అంశాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిఫామ్ లు విద్యార్థులకు పంపిణీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని, గ్రీన్ బోర్డులు తరగతి గదుల్లో ఏర్పాటు చేయించాలని, ఆహార పదార్థాలు గ్యాస్ స్టౌ పైనే సిద్ధం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**సిరిసిల్ల సెప్టెంబర్ 2 నవభూమి బ్యూరో:** పట్టణ పరిధిలోని కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థులకు స్వాగతం చెప్పే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నా జిల్లా ఎస్పీ.ఈసందర్భంగాఎస్పీ మాట్లాడుతూ...సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని,చారవణిలో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాల్లో వలలో చిక్కుకోవద్దన్నారు. విద్యార్థులలో సైబర్ నెరలపై చైతన్యం తీసుకరవలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియను వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు.సైబర్ నేరానికి గుర్తైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని భయపడవద్దని తెలిపారు.విద్యార్థులకు లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్ ,క్రెడిట్ కార్డ్,మ్యాట్రి మోని,లాటరీ గిఫ్ట్,మల్టీ లెవల్ మార్కెటింగ్ ,క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసలపై విద్యార్థులకు జిల్లా సైబర్ సెల్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ తొలి దశలోనే కట్టడి చేయాలని,ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికను గకనిస్తూ ఉండాలని తెలిపారు.కళాశాల ఆవరణలో సీనియర్స్-జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలని ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల లకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని,గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని,గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, కళశాల ప్రిన్సిపాల్ జగన్, కళశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో కమాన్ పూర్ మండలం



**రామగిరి, సెప్టెంబర్ 02 (నవభూమి న్యూస్):** కమాన్ పూర్ మండలం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందని బిజెపి నాయకులు ఆరోపించారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం జూలపల్లి గ్రామాలను మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో పర్యటించారు. ఆయా గ్రామాల పాఠశాలలను గ్రామపంచాయతీలను బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వారు పరిశీలించారు అలాగే గుండారం ఎస్సీ కాలనీలో పాఠశాల భవనం ఉండగా అది నిరూపకయోగంగా మారిందని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ గృహాలు ఇవ్వాలని చాలా ఇండ్లు బీదలై కూలిపోయే దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులు లేక అంగన్వాడి పాఠశాలలు దయనీయంగా తయారయ్యాయని అన్నారు. పాతబడ్డ అంగన్వాడి పాఠశాలల పై పెచ్చులు ఊడి పడుతున్నాయని దీంతో చిన్నారులకు గాయాలయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద చెరువు కట్టకు పూర్తిగా బురద మయంగా మారిందని ఇది సమస్యగా మారిందని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పి ఈ టి లేక అలాగే కంప్యూటర్లు లేక విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. అలాగే గ్రామాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ మరియు కాలువలు శుభ్రపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ మచ్చ గిరి రాము దండే లక్ష్మీనారాయణ మట్ట శంకర్ జంగాపల్లి అజయ్ కొంతకాని విశ్వతేజ పెద్దపల్లి శ్యామ్ కొమ్ము శ్రీనివాస్ గుండు అంజి పవన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు..!!

**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 02:**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం...జనగామ జిల్లా పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తీగారం గ్రామంలో,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా ప్రియతమా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమార్ స్వామి,కాంగ్రెస్ నేతలు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించి,చిత్ర పటానికి పూల మాల వేసి వైఎస్ఆర్ ను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి మాట్లాడుతూ,,,ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేత వైఎస్సార్, రైతు బంధు, పేదల పాలిట దేవుడు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన కోట్లాది ప్రజల జీవితాలను మార్చారు.అలాంటి ప్రజానాయకుడిని స్మరించుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మమని అన్నారు.వైఎస్సార్ అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివి. వై వైఎస్ఆర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల కోసం కృషి చేస్తామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్, గడ్డం యాక సోమయ్య,బీసీ సెల్ అధ్యక్షులు బైకని ఐలేష్ యాదవ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, నియోజకవర్గ యువజన నాయకులు గోనె మహేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వీరమనేని యకాంతరావు,తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,టౌన్ గ్రామ అధ్యక్షులు కమ్మగాని నాగన్న,గ్రామ అధ్యక్షులు బేతి కుమార్,మార్కెట్ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి,బానోత్ రమేష్ నాయక్ ,మాజీ వార్డ్ మెంబర్ పెనుగొండ రమేష్,పన్నీరు వెంకన్న, ఎండీ. మదర్,ఎండీ.సలీమ్,నీరేటి చంద్రయ్య, సలేంద్ర సంపత్, గడ్డం బాబు,మంగ శోభన్ బాబు ములుగురి యాకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## వినాయక చవితి అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 2:-** మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ బొర్రాయి వద్ద శ్రీ ఆంజనేయ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 31వ వినాయక చవితి వార్షికోత్సవ భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాలరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్ల వెంకన్న, పుట్టపాక శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు కాంతరెడ్డి, రమేష్ నాయక్, పాతూరి శరత్, యూత్ కాంగ్రెస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అడవిదేవులపల్లి మండల పంచాయతీల తుది ఓటర్ల జాబితా




**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 2:-** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మంగళవారం గ్రామపంచాయతీల యెక్క వార్డుల వారిగా ఫోటో ఓటర్ల తుది జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అడవిదేవులపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము నోటీసు బోర్డు పెట్టామని ఎంపీడీఓ మాతంగి రమేష్ తెలిపారు.

## ప్రజల సహకారంతో శాంతి భద్రతల నిర్వహణ

### ఒన్ టౌన్ నూతన ఇన్స్పెక్టర్నాగభూషణ్ రావు



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 2:-** ప్రజలందరి సహకారంతో శాంతి భద్రతలు నిర్వహిస్తానని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాగభూషణరావు అన్నారు. మంగళవారం. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పోలీసునిర్వహణ, సిబ్బందిపై ఎలాంటి ఫిర్యాదులు వస్తే తక్షణం పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో దొంగ తనాల నివారణ, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టెందుక నిఘా పెంచుతామని ఆయన అన్నారు. ఇందుకు ప్రజా సహకారం ఉండాలని కోరారు.

## రెండు పడకల ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి వివేక్

**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలో నిర్మాణం చేసిన రెండు పడకల ఇండ్ల పట్టాలను 230 మంది లబ్ధిదారులకు మంగళవారం స్థానిక ఆర్ కెసిఓఎ క్లబ్ లో చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా పంపిణీ చేశారు.అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని,బిఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు ,ఒక్క రెండు పడకల ఇండ్లను పంపిణీ చెయ్యలేదని ఎద్దేవా చేశారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని,రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.వరదల తో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం అందిస్తామని అన్నారు.గత ప్రభుత్వం లో పంటలు మునిగినప్పుడు ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకులు వెళ్ళి పంటలను చూడలేదని ఎద్దేవా చేశారు.బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలని,రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపల్, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
బుధవారం
03 | సెప్టెంబర్ | 2025

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ విజయవంతం



**సిరిసిల్ల సెప్టెంబర్ 2 నవభూమి బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో అలసత్వం వహించడం సరికాదని అన్నారు, రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని అన్నారు వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు, పెరిగిన ధరలకనుగుణంగా మెస్- కాస్మోటిక్ చార్జీలను పెంచి బకాయిలు విడుదల చేయాలని అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దని అన్నారు విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, జలంధర్, అరుణ్, విష్ణు, యశ్వంత్ ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘనసన్మానం



**రామగిరి, సెప్టెంబర్ 02 (నవభూమి న్యూస్):** సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురిని మంగళవారం ఘనంగా సన్మానించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు సగర సంగం అధ్యక్షుడు రేవల్లి శంకర్ ను సుభాష్ యూత్ అధ్యక్షుడు రేవల్లి శివ లను అలాగే ఉపాధ్యక్షుడు విజయ్ లను గణపతి సన్నిధానంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామ్ చరణ్ గౌడ్ గట్టు సతీష్ రేవల్లి ముండయ్య పొన్నం సతీష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోటీ తత్వాన్ని తట్టుకుంటున్న ఫోటో స్టూడియో యజమానులు



**రామగిరి, సెప్టెంబర్ 02 (నవభూమి న్యూస్):** నేడు కంప్యూటర్ యుగంలో ఫోటో స్టూడియో యజమానులు పోటీ తత్వాన్ని ఎదుర్కొంటున్నారని కమాన్ పూర్ ఎస్సై కొట్టు ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఫోటో ల ధరల పట్టికను ఎస్సై కొట్టు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోటో స్టూడియో లకు. మంచి లాభాలు చేకూరేవని అన్నారు. ప్రస్తుతం వారికి లాభాలు లేకుండా ఏదో కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండీ అనిల్ ప్రధాన కార్యదర్శి దబ్బేట సంతోష్ కోశాధికారి జంగిల్ పోశారు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్య వేళ నాగరాజు మాజీ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ పోల్దాసరి రమేష్ వడ్లకొండ సంపత్ బోస్కుల కుమార్ జంగపల్లి నాగరాజు రాజ్ కుమార్ సాయి శశి పాల్గొనడం జరిగింది.

## లైన్స్ క్లబ్ చైర్మన్‌కు ఘనసన్మానం




**రామగిరి,సెప్టెంబర్ 02 (నవభూమి న్యూస్):** కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు.హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ డాక్టర్ అరవింద ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర ధానాలను ప్రోత్సహించినందుకు గాను నిర్వహించిన సెమినార్లో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ కె శశి చేతుల మీద నుండి సత్కారం పొందారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు సదాశ య ఫౌండేషన్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో సదాశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి చౌదవరపు లింగమూర్తి ప్రచార కార్యదర్శి వాసు కమాన్పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శంకర్ భీష్మాచారి చంద్ర మొగిలి పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన వ రాజేంద్ర రావు



**చిన్నంబావి ఆగస్టు 2 నవభూమి:** చిన్నంబావి మండల నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన పి ఆర్ రాజేంద్ర రావు ( గజిటెడ్ హెడ్మాస్టర్ దగడపల్లి) మండలంలోని ఉపాధ్యాయులు అందరూ సమయ పాలన పాటించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించడం జరిగింది అనుమతి లేకుండా డుమ్మా కొట్టే ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు అదేవిధంగా అన్ని పాఠశాలలను పరిశీలిస్తానని చెప్పారు నూతన ఎంఈఓ ను మరియు శ్రీమతి మీనాక్షి( కొప్పునూర్ హై స్కూల్ హెడ్ మాస్టర్)ను సన్మానించిన తపస్ మండల అధ్యక్షులు అనుకలి శివ రాముడు,ప్రధాన కార్యదర్శి కర్ణాకర్, విజయవర్ధిని, రమణమ్మ తదితర ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది

## ఫోటోగ్రఫీ నూతన కార్యవర్గం ఎన్నిక

**మహాముత్తారం సెప్టెంబర్ 2 నవభూమి:** మహాముత్తారం మండలంలో శ్రీ శాతవాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి గులాం పాషా మరియు కార్యవర్గ సభ్యులు బౌతు రాజ్ కుమార్ అద్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులుగా షాజహాన్, ప్రధాన కార్యదర్శిగా పారిపెల్లి ప్రశాంత్, కోశధికారిగా గజ్జల నరేష్, కార్యదర్శిగా తాళ్లపల్లి నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్యామ్,శివ కుమార్,కుమార్,పవన్,దేవేందర్,రాజేష్,మల్లి కార్జున్, పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో ర్యాలీ,నిరసన




**భూపాలపల్లి,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఉద్దేశంతో జిల్లా ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి,అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ మాట్లాడుతూ భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగిందని,పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని,అదే విధంగా పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ ఛార్జీలు తక్షణమే విడుదల చేయాలని,అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలను సొంత భవనాలు నిర్మించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు.వెంటనే విద్యారంగ సమస్య లు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో సమర శీల పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పంకిడి శ్రావణ్,జిల్లా కమిటీ సభ్యుడు సాగర్, తరుణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వర్షాకాల సీజన్లో యూరియా అందించడంలో విపలమైందని ఆరోపించారు.రైతులు వ్యవసాయ పనులు విడిచి పెట్టుకొని ఒక రోజంతా క్యూలో నిలబడ్డ కూడా ఒక బస్తా యూరియా కూడా దొరికిన దాఖలాలు కానరావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఇలాంటి కష్టం రాకూడదని ఇబ్బంది పడుతున్నారని,కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సకాలంలో యూరియా అందిస్తున్నామని చెప్తున్నారే తప్ప ఆచరణలో కొనసాగడం లేదు అని పేర్కొన్నారు. తక్షణమే యూరియా కష్టాల నుంచి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కాటారం సబ్ డివిజన్ పరిధిలో యూరియా డీలర్స్ యూరియాను నిల్వ ఉంచు కొని ఒక డిఎపి బస్తా కొంటేనే ఒక బస్తా యూరియా ఇస్తున్నారని,అది రైతులు ఎరువుల దుకాణాల చుట్టూ ఒకటికి పది సార్లు తిరిగితే తప్ప ఇవ్వడం లేదు అని,తక్షణమే సబ్ కలెక్టర్ స్పందించి సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల వ్యవసాయ అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయి లో డీలర్ షాపులపై తనిఖీలు నిర్వహించి నిర్లక్ష్యం చేస్తున్న డీలర్ షాపులో లైసెన్స్ రద్దుచేసి సకాలం లో రైతులకు యూరియా అందించాలని లేకపోతే ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్,నాయకులు తోటపల్లి బాబు రెడ్డి,బుర్రి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు ఎరువుల దుకాణాలను పర్యవేక్షించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు ఎరువుల దుకాణాలలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించి నానో యూరియా,నానో డిఏపి ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.దేవరాంపల్లి లోని శ్రీ రాజ రాజేశ్వరి ఫెర్టిలైజర్ షాప్ లో యూరియా నిలువల ను పర్యవేక్షించి,రైతులకు నానో యూరియా వాడడం వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఉదయం నుండి వరుసలో నిలబడ్డ రైతులను గమనించిన వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం సిబ్బంది సహకారంతో పట్టా పాస్ బుక్ విస్తీర్ణానికి అనుగుణంగా ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియాను దగ్గరుండి పంపిణీ చేయించారు. అనంతరం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల భగవాన్ ట్రేడర్స్ లో నిర్వహిస్తున్న యూరియా పంపిణీ నీ పర్యవేక్షించారు.నానో యూరియా వాడడం వలన అధిక లాభాలు ఉంటాయని రైతులకు వివరించారు.ఎరువుల దుకాణాలలో స్టాక్ రిజిస్టర్ లను,స్టాక్ బోర్డు లను,ధరల పట్టికలను పరిశీలించి ఎరువుల దుకాణాల యజమానులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రాజన్న,ఎరువుల దుకాణాల యజమానులు,రైతులు పాల్గొన్నారు.





## జీపీలలో వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితా ప్రచురణ



**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటుగా కాటారం మండలం లోని 24 గ్రామ పంచాయతీ లలో వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితాను ప్రచురణ చేయడం జరిగిందని కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కాటారం మండలం లోని 24 గ్రామ పంచాయతీలో గల 210 వార్డులకు గాను మొత్తం ఓటర్లు 30785 అని, ఇందులో పురుషులు 14883,స్త్రీలు 15894, ఇతరులు 08 అని తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అద్దూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి



**భూపాలపల్లి,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం కొయ్యూరు లో మంగళవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా యూరియా దొరకడం లేదని,ఒక లారీ లోడ్ రావడానికి వారం రోజులు పడుతుందని,వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరి పోవడం లేదని, ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న,దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్ళి పోతున్నారు అని పేర్కొన్నారు. మళ్లీ లారీ వస్తదని చిట్టీలు ఇచ్చిన లారీ రావడానికి వారం పడుతుందో,పది రోజులు పడుతుందో అని రైతుల నిరాశ చెందుతున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో భూపాలపల్లి జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే కాటారం డివిజన్ ప్రాంత రైతులకు సకాలంలో యూరియా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకొని మిగిలిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని అన్నారు.రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని రైతులను ఈ విధంగా ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని పార్వతి హెచ్చరించారు.

## ఝాన్సిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 02:** జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జెత్య తండాకు చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యులు నరసింహ నాయక్ కాంగ్రెస్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నరసింహ నాయక్ తో పాటు సీనియర్ నాయకులు రామ్దాన్ వీరన్న, ఫుల్ సింగ్, బీమా నాయక్, సంగ్యా కిష్టు నాయక్ లు కూడా పాల్గొన్నారు.వీరంతా కలిసి కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి, భవిష్యత్తులో ప్రజలకు న్యాయం చేయగలదని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ చేరికలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రత్యక్షంగా పాల్గొని వారిని ఆహ్వానించారు.పార్టీ తత్వ సూత్రాలను,ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటును వివరించారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ,,పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలోపేతం అవుతోందని,గ్రామ స్థాయిలోనుంచి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు మన పార్టీలో చేరుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని,మనం అందరం కలిసికట్టుగా పని చేస్తే ప్రజల ఆశయాలను నెరవేర్చగలమని నమ్ముతున్నానని అన్నారు.స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగుదామని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,నియోజక వర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,నాయకులు అందే యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 02:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో,జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు,జనసేన పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో,, పాలకుర్తి మండల బీసి బాయ్స్ హాస్టల్ లో పిల్లలకి దోమతెరలు అందించారు.అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,,రానున్న రోజుల్లో జనసేన పార్టీని కూడా తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చేలా ఇంటింటికి జనసేన పార్టీ నినాదాలను తీసుకెళ్లేలా కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల సైదులు, మాదరాజు అశోక్, బండి ప్రశాంత్, భూక్య బాలునాయక్, కళ్యాణ్,పూజారి సాయికిరణ్, మారోజు సాయి, వడ్లకొండ శ్రావణ్, సోమ సాయి, గుండె మనోజ్, మహేష్ తదుపరిలు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీతో ప్రాణాలు కాపాడిన ఆపద్బాంధవుడు



**రామగిరి,సెప్టెంబర్ 02 (నవభూమి న్యూస్):** ఆరోగ్యశ్రీ తో ఎందరో బీదల ప్రాణాలు కాపాడిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరు సంవత్సరాల కాలం పాటు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారని ఈ కాలవ్యవధిలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం అభ్యున్నతికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని వెల్లడించారు. 108 వంటి అంబులెన్సును ప్రవేశపెట్టి రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో అందుబాటులోకి తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, ఎం రఫీక్, మాజీ సర్పంచులు, కటకం రవీందర్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు పిల్లి శేఖర్ మతిన్ ఖాన్ పిడుగు శంకర్ భాద్రపు శంకర్ చొప్పరి శేఖర్ లల్లు వడ్లకొండ శంకర్ వడ్లకొండ మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల కష్టాలు




**జన్నారం, నవభూమి :-** ప్రభుత్వ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం వలన రైతన్నలు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎకరం రెండెకరాలకి ప్రభుత్వం ఇచ్చే ఒక యూరియా బస్తా కోసం గంటల తరబడి క్యూలైన్లో వెయిట్ చేస్తున్నారు. సరిగ్గా సిగ్నల్ సేవలు అందకపోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆకలితో అలమటించి లైన్లో వెయిట్ చేసి నిరసించి పోతున్నారు ఒకవైపు ఎరువుల కొరత లేదంటూ ప్రభుత్వం అధికారులు చెబుతున్న మాటలు నమ్మశక్యం కావడం లేదు బ్లాక్లో దొరికే యూరియా ప్రభుత్వం పంపిణీ చేసే కేంద్రాల్లో ఎందుకు దొరకడం లేదంటూ ప్రభుత్వంపై రైతన్నలు మండిపడుతున్నారు.గత వారం పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతన్నలు ప్రభుత్వం పంపిణీ చేసే ఎరువుల కోసం వర్షంలో తడుస్తు గంటల తరబడి నిలుచొని దయనీయమైన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇలాంటి దయానియమైన పరిస్థితి రావద్దని ప్రభుత్వం యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని కోరుతున్నారు.

## చిదినపల్లి పాఠశాలలో టాయిలెట్ నిర్మాణం వెంటనే చేపట్టాలి

### పీఆర్టీయు మండల శాఖ ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి

**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం చిదినేపల్లి ప్రాథమిక పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి సందర్శించారు.ఎన్నో సంవత్సరాలుగా టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఇక్కడ ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,విద్యార్థులు టాయిలెట్స్ లేక పోవడంతో బయట పరిసరాలకు వెళ్లడం వలన చుట్టుపక్కల చెట్లు పొదలు,విష పురుగులు,తేళ్ళు,పాముల వలన ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని,ఇప్పటి కైనా పాఠశాల ఆవరణలో వెంటనే టాయిలెట్స్ నిర్మాణం చేపట్టే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని,అవసరమైతే జిల్లా కలెక్టర్ తమ ప్రత్యేక నిధులతో ఇక్కడ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. భాగ్యలక్ష్మి,గ్రామ కార్యదర్శి దేవేందర్,ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు ఎన్.సత్యం, ఉపాధ్యాయురాలు కావేరి తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు భాష అస్తిత్వానికి ప్రతీక తెలుగు వర్సిటీ




**నాంపల్లి(హైదరాబాద్)-నవభూమి:** తెలుగు భాషా అస్తిత్వానికి ప్రతీకగా నెలకొల్పబడిన తెలుగు విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో సేవలందిస్తున్న సృజనశీలురులకు పురస్కారాలు అందజేస్తూ వారిలో కొత్త ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని కలుగజేయడం అభినందనీయని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరిక్రిష్ణ అన్నారు. వివిధ రంగాలలో విశేషమైన సేవలు అందించిన 24మంది ప్రముఖులకు 2023 సంవత్సరానికి గాను కీర్తి పురస్కారాలను మంగళవారం నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మామిడి హరిక్రిష్ణ మాట్లాడుతూ.. భాష, సాహితీ రంగాలకు తెలుగు విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ప్రశంసించారు. తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వీ నిత్యానందరావు పురస్కారగ్రహీతలను సభకు పరిచయం చేసి విశ్వవిద్యాలయం కృషిని సభికులకు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవా విభాగం అసిస్టెంట్ డైరక్టర్ రింగురామ్మూర్తి పాల్గొన్నారు. కీర్తి పురస్కారాలను మునిమడుగుల రాజారావు (ఆధ్యాత్మికసాహిత్యం), డాక్టర్ వారణాసి వెంకటేశ్వర్లు (ప్రాచీన సాహిత్యం), కొరుప్రోలు హరనాథ్ (సృజనాత్మక సాహిత్యం), సీఎస్ రాంబాబు (కాల్పనిక సాహిత్యం), ప్రభాకర్ మందార (అనువాద సాహిత్యం), డాక్టర్ టీ లక్ష్మీనారాయణ (అనువాదం), డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ (బాల సాహిత్యం), సయ్యద్ హనీఫ్ (వచన కవిత), నందకిషోర్ (వచన కవిత యువకవి), డాక్టర్ ఇరువింటి వెంకటేశ్వరశర్మ (గజల్), డాక్టర్ రాయల హరిశ్చంద్ర (నాటకరంగంలో కృషి),

## గణేష్ ఉత్సవాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ప్రతి రోజు భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అభిషేకాలు,అర్చనలు నిర్వహించి,స్వామి వారికి పలు రకాల వంటకాల తో నైవేద్యం సమర్పించారు.నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజులో బాగంగా మంగళవారం సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామి వారిని 108 రకాల వంటకాలతో నైవేద్యాలు చేసి గణేశునికి సమర్పించారు.గణపతి నవరాత్రుల సందర్భంగా ఈ మండపం వద్ద ప్రతిరోజూ రోజుకొక కార్యక్రమం నిర్వహించబడునని నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,రెడ్డి గాండ్ల సంఘం సబ్యులు,వ్యాపారస్తులు,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజా సేవలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పసునూరి నవీన్

**బీఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్**



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 02:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఆరాధ్య దయాగ్రస్టిక్ పక్కన శ్రీ విగ్నేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా,పాలకుర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ గణపతి పూజా సేవలో పాల్గొని,మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, విగ్నేశ్వరుని నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మహాముత్తారం సెప్టెంబర్02 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పవన్ కళ్యాణ్ వీరాభిమాని విజ్జగిరి రమేష్(పంజా) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతే మా పవన్ కళ్యాణ్ అన్న లక్ష్యమని, సనాతన ధర్మమంటే కేవలం హిందూ మతం కాదని అది మానవత్వమని అది మనందరి ధర్మమని ఈ ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని, మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ వీరాభిమాని విజ్జగిరి రమేష్ (పంజా) మండల బిజెపి అధ్యక్షులు పూర్ణచందర్, మండల నాయకులు సడవలిరావు, రత్నం లక్ష్మణస్వామి, కల్వచర్ల రాజు, డాక్టర్ రఫీ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి యూత్ గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**మహాముత్తారం సెప్టెంబర్02 నవభూమి:** మహాముత్తారం మండలకేంద్రంలో బొబ్బిలి వాడలో బొబ్బిలి యూత్ ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం చందుపట్ల రాజ్యలక్ష్మి-వేణుగోపాల్ రెడ్డి దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజయ్య, ముక్కెర రాజమల్లు, మారగోని రాజేష్, కాసగోని శంకర్, బొబ్బిలి యూత్ సభ్యులు రంజిత్, కార్తీక్, నితిన్, హరీష్, రాజు, రూపేష్, ఎండి సలీం మరియు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.



## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం





**కల్వకుర్తి,సెప్టెంబర్ 2,వభూమిన్యూస్:-**కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా మండలంలోని కొండ్రిగాని బోర్డ్ తండాలో ఇటీవల మృతి చెందిన సభావత్ భీమ్లి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ 10500 రూపాయల ఆర్థిక సాయం అందించారు.అనంతరం సలార్పూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన జంగయ్య కుటుంబాన్ని పరమర్శించి. అనంతరం జంగయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జంగయ్య కుటుంబానికి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నెనావత్ లక్కీ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు మాజీ వార్డు సభ్యులు బాబా శ్రీను నాయకులు హరిచంద్ శ్రీను మున్యా బాలు పాండు తావు వెంకటయ్య చంద్రు బావోజి సేవ్య వెంకటేష్ శరత్ వినోద్ గణేష్ నరేష్ నాజం లక్య రమేష్ సిలారి శ్రీధర్ గోబ్రు మున్యా చందు నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## జనార్దన్ రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయండి



**కల్వకుర్తి,ఊర్కొండ,సెప్టెంబర్ 01,నవభూమి న్యూస్:-** ఊర్కొండ మండలంలోని మాదారం గ్రామం నుంచి ఊర్కొండ మండలం వరకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రానున్నాడు.మాదారం నుంచి రాచాలపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు అయినా పనులు చేపట్టకపోవడంతో పనుల మీద మండలానికి వెళ్లేవారికి రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రోడ్డు పనులు తక్షణమే మాదారం నుండి రాచాలపల్లి వరకు చేపట్టాలని, 3 సెప్టెంబర్ 2025 (బుధవారం) ఉదయం 10 గంటల కు మాదారం నుండి ఊర్కొండ మండలం వరకు పాదయాత్ర చేపట్టానన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు వివిధ గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవతం చేయగలరని కోరారు.

## కేసీఆర్‌ను బద్నాం చేసే కుట్ర

**హైదరాబాద్-నవభూమి:**కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల అంశాన్ని సీబీఐ విచారణకు అప్పగించాలన్న రాష్ట్రప్రభుత్వ నిర్ణయం పై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ కుట్రపన్నిందంటూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనల కు దిగాయి. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహ నం చేసి నిరసన తెలిపాయి. పలుచోట్ల బీఆర్ఎస్ శ్రేణులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకున్నాయి. మహబూబాబాద్ జిల్లా కురవిలో జాతీయ రహదారిపై మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. మహబూబాబాద్‌లో వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి వెళు తున్న మంత్రుల దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని తప్పించి కా న్వాయ్‌ను పంపించారు. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూరు బస్టాండ్ సెంటర్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విచారణ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనపెట్టి, గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని ఎర్రబెల్లి ఆరోపించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి సబితారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ నిర్వహించారు. సీబీఐ విచారణ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనబెట్టి.. గోదావరి జలాలను ఏపీలోని బనకచర్లకు అక్రమంతా తరలించుకు వెళ్లడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేశాయి. సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. జగిత్యాలలో కార్యకర్తలు కళ్లకు గంత లు కట్టుకొని రాస్తారోకో నిర్వహించారు. సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ కట్టపై 'ఇది కాదా కాళేశ్వరం.. ఇదే కదా కాళేశ్వరం' నినాదంతో ఉన్న 100 మీటర్ల బ్యానర్‌ను ప్రదర్శించారు.



## టీఎల్ఎం మేళలతో విద్యార్థులు ఎంతో నైపుణ్యం సాధిస్తారు




**కల్వకుర్తి సెప్టెంబర్ 1,నవభూమిన్యూస్ ప్రతినిధి:-**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి టిఎల్ఎం మేళాలు ఎంతగానో దోహదపడతాయని కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. కల్వకుర్తి జెడ్.పి హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళకు కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో మేదోసంపతి, మనోవికాసం పెంపొందించడం ఈ మేళాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో మనో కంఠస్థం కోసం వారికి సులువుగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు బొమ్మలు స్వయంగా వేసి విద్యార్థులకు నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ నైపుణ్యం ప్రైవేటు పాఠశాలలో ఎక్కడ కనిపించదని సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. ఈ పరంపర నిరంతరం కొనసాగిస్తూ విద్యార్థులను దేశ అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆమె ఆకాంక్షించారు. పలు రంగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం బెక్కర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మ్యాథమెటిక్స్ రంగంలో ప్రథమ బహుమతినీ, మ్యాథమెటిక్స్ రంగంలో ద్వితీయ బహుమతిని ఊరుకొండ పేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి పాఠశాల ఉపాధ్యాయులకు ఈ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్ ,సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి ,కల్వకుర్తి, ఊరుకొండ మండలాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## కల్వకుర్తిలో శిథిలావస్థలో పాఠశాల వంట గది



**కల్వకుర్తి,సెప్టెంబర్ 2, నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:-**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో వంటగది ప్రమాదకరంగా మారింది. భవనం వర్షానికి నీళు కారుతూ ఎప్పుడు కూలిపోతుందోనని భయం నెలకొంది.వంట మనుషులు అలివేలు,శాంతమ్మలు మాట్లాడుతూ,,పైకప్పు ఎప్పుడు కూలి పోతుందోనని క్షణం క్షణం భయంతో పనిచేస్తున్నామని అన్నారు.అధికారులు తక్షణమే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ దే



**కల్వకుర్తి సెప్టెంబర్ 2 నవభూమి న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుంది అని తెలిపారు.కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు సిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,జమ్ముల శ్రీకాంత్,పుస్తకాల రాహుల్,సంతు యాదవ్,నాని యాదవ్,భాస్కర్,రేష్మ బేగం,పడకంటి వెంకటేష్,సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీబీఐ చేతికి వామనరావు దంపతుల హత్య కేసు

**న్యూఢిల్లీ-నవభూమి:** న్యాయవాది వామనరావు దంపతుల హత్య కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎఫ్ఐఆర్‌లో వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను నిందితులుగా చేర్చింది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్‌స్పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17న వామనరావు దంపతులను హత్య చేసిన ఘటన నాడు సంచలనం సృష్టించింది. దర్యాప్తు జరిపిన రాష్ట్ర పోలీసులు కొందర్ని అరెస్టు చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని వామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో దర్యాప్తు బాధ్యతలను సీబీఐకి అప్పగిస్తూ గత నెల 12న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## ఈవీఎం గోదాంను కలెక్టర్ తనిఖీ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్(02)** జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షోమ్ తో కలిసిజిల్లాకలెక్టర్,ఎన్నికలఅధికారి రిజ్వాన్ బాషా షేక్, మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసంద ర్భంగాభద్రతాపుస్తకం, సీసీకెమెరా పనితీరు,అగ్నినియంత్రణ సదు పాయాలనుకలెక్టర్ పరిశీలించారు ఈవీఎంలైన వీవీప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్ల భద్రతాప్రమాణాలనుకట్టుదిట్టంగా అమలుచేసి, పారదర్శకంగా నిర్వ హించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్పార్టీ బి.భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ ఆర్.రవి, బిజెపిపార్టీ ఏ.విజయభాస్కర్,టిడిపి పార్టీ అజయ్,బిఎస్పీ పార్టీ చంద్రశేఖర్, ఆర్డిఓ గోపిరామ్, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధిసెప్టెంబర్(02)** జనగామకలెక్టరేట్ కార్యాలయానికి మంగళవారం విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు జిల్లా అధనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్,డిసిపి రామచంద్ర నాయక్లతో కలసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పుష్ప గుచ్చాలను అందజేస్తూఘనంగా స్వాగతం పలికారు

## గణపతి మండపం వద్ద సహస్ర దీప అలంకరణ



**కాటారం,సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గల బృందావన్ కాంప్లెక్స్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఏడవ రోజున గణపతి మండపం వద్ద అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యం లో భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు,కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు.సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గణపతి మండపం ముందు పలు రకాల దీపాలతో వివిధ రకాల రూపాలతో చూడ ముచ్చటగా దీపాలు వెలిగించి సహస్ర దీప అలంకరణ చేశారు.పూజ అనంతరం పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశాడు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి,సెప్టెంబర్ 2,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6,7, 18వార్డులకు సంబంధించిన 60 మంది లబ్ది దారులకు సంబంధించిన నూతన రేషన్ కార్డులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు చిన్న రాంరెడ్డి నాయకులు పార్షపాకుల శేఖర్ సైదుల్ దున్న సురేష్ శీను శేఖర్ రాము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు అమిత్‌షా

**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్‌లో ఈ నెల 6న జరగనున్న గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రానున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు ఆయన వస్తున్నారని బీజేపీ వర్గాలు తెలిపాయి.

6న ఉదయం 11 గంటలకు అమిత్ షా ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. ఐటీసీ కాకతీయ హోటల్‌లో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చార్మినార్ వద్ద, 3.30 గంటలకు ఎంజే మార్కెట్ వద్ద జరిగే శోభా యాత్రలో పాల్గొంటారు. కాగా, కేంద్ర హోంమంత్రి వినాయక శోభాయాత్రకు వస్తుండటం ఇదే తొలిసారి అని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.